నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

వర్షానికి మునిగిన వ్యవసాయ శాఖ కార్యాలయం



నవతెలంగాణ బాలానగర్
బాలానగర్ మండల కేంద్రం బుధవారం, గురువారం కురిసిన తేలికపాటి వర్షానికి వ్యవసాయ శాఖ కార్యాలయం. ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం పాతది వీటితో కలకలలాడుతున్నాయి. ఈ రెండు కార్యాలయాలు అట్టడుగున ఉండటంతో కొత్తిపాటి వర్షం రాగానే మీరు చేరుకుంటుంది. అధికారులు పట్టించు కోకపోవడంతో మీరు నిల్వ ఉంటుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి లెవెల్ చేయించుకునే బాధ్యత అధికారులదేనని స్థానికులు అన్నారు.

గిరిజన బాలికల వసతి గృహం ప్రారంభం



జడ్చర్ల : ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహమును ప్రారంభించిన ఎమ్మెల్యే చర్లకొల్ల లక్ష్మారెడ్డి. జడ్చర్ల మున్సిపల్ పరిధి 24వ వార్డు క్లబ్ రోడ్ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహమును జడ్చర్ల ఎమ్మెల్యే చర్లకొల్ల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ చైర్మన్ రమావత్ వాల్య నాయక్ ,జడ్చర్ల మున్సిపాల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ,డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ , బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే గోవర్ధన్ రెడ్డి , వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ,గిరిజన సోదర సోదరీమణులు, విద్యార్థినిలు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా పై
రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్..!

- కల్వకుర్తి, అచ్చంపేట లో గెలుపే లక్ష్యంగా అడుగులు..
- అధికార పార్టీ నాయకులకు గాలం వేస్తున్న రేవంత్.
- ఎమ్మెల్యేల పై ఉన్న వ్యతిరేకత క్యాచ్ చేసుకునే ప్రయత్నం



ఈ ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే అచ్చంపేటతో పాటు కల్వకుర్తి నియోజకవర్గం వర్గాలు ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి గజ్వేల్ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు. రేవంత్ రెడ్డి సైతం అదే మాదిరిగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని అందుకే ఆయన వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు వివిధ పార్టీల నాయకులు స్పష్టం చేస్తున్నారు.

రేవంత్ రెడ్డి సీఎం అయితే ఈ ప్రాంతాలు అభివృద్ధి

నవతెలంగాణ- కల్వకుర్తి
టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సొంత జిల్లా కావడంతో 14 కు 14 అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఇప్పటికే జిల్లాలో పలు సర్వేలు చేయించిన ఆయన గెలుపు గుర్రాలకే టికెట్ ఇచ్చేందుకు అధిష్ఠానాన్ని ఒప్పించారు. అందులో భాగంగానే అధికార పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఈ విషయంలో ఇప్పటికే సత్ఫలితాలు సాధించిన ఆయన మరింత దూకుడుగా ముందుకు సాగుతున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న నేపథ్యంలో ఈ ప్రభావం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉండే అవకాశం ఉందని పలువురు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందర్నీ ఐక్యమత్యం చేస్తూ వారిలో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నారు. పోటీ లేని నియోజకవర్గం లో అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయింది. పోటీ ఉన్న స్థానాలలో నాయకుల మధ్య సయోధ్య కుదిరిచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే గద్వాల్ నియోజకవర్గం నుంచి జడ్పీ చైర్మన్ సరిత, కొల్లాపూర్ నుంచి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి, వనపర్తి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి నియోజక వర్గానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి తోపాటు, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. చేరికలతో కాంగ్రెస్ పార్టీ నాయ కులలో ఉత్సాహం రెట్టింపు అయింది.

-కల్వకుర్తి, అచ్చంపేట రేవంత్ ప్రత్యేక దృష్టి..
సొంత నియోజకవర్గం అచ్చంపేట తో పాటు, పక్కనే ఉన్న కల్వకుర్తి నియోజకవర్గం పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అచ్చంపేట నుంచి డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పోటీ చేసనుండగా, కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంకా ఖరారు కాలేదు. అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నందున ఈ రెండు నియోజక వర్గాలపై రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి గెలిపే లక్ష్యంగా పార్టీ నాయకులను సమయత్వం చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో అధికార పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై ప్రజలలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత నెలకొని ఉన్నట్లు ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఇప్పటికే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. అధికార పార్టీ నాయకులు మాత్రం అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గం లో సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై ప్రజలలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత నెలకొని ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఇందులో భాగంగానే అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే నియోజకవర్గం లో విజయం సునాయాసం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారు. కసిరెడ్డి నారాయ ణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్ని స్తున్నట్లు సమాచారం. వెల్దండ మండలంలో అధికార పార్టీ నాయ కులు దాదాపు 90శాతం రేవంత్ రెడ్డికి టచ్ లో ఉన్నట్లు సమాచారం. కసిరెడ్డి నారాయణరెడ్డి కి పార్టీ టికెట్ వస్తే వారంతా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతుంది.

ఉచిత విద్యుత్ అమలు చేయాలని నేడు ధర్నా



నవతెలంగాణ - మహబూబ్ నగర్
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 342 జీవో ప్రకారం దళితులకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణువర్ధన్ అన్నారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏనుగొండ లో గురువారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ లోని విద్యుత్ సౌదా ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్‌కు అర్హులయ్యే వారందరూ ఆధార్ ధ్రువపత్రం , కుల ధ్రువపత్రం , విద్యుత్ బిల్లు వంటి వివరాలతో ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు వేణు గోపాల్, శ్రీను, రాములు,నాయకులు వేణుగోపాల స్వామి పాల్గొన్నారు.

కీళ్ల నొప్పుల కు ఆధునిక వైద్యం

- ఎస్వీఎస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.జె రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రిలో కీళ్లనొప్పులకు ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని ఎస్వీఎస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేజే రెడ్డి అన్నారు. గురువారం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతూ కీళ్ల వ్యాధితో బాధపడుతున్న ప్రజలు ఎవరు భయపడేది వలసిన అవసరం లేదని నేడు ఎంతో అధునాతనమైన వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రపంచ ఆర్థ్రైటిస్ డే సందర్భంగా అక్టోబర్ 5 నుండి 12 వరకు ప్రజలందరికీ ఉచిత అవగాహన శిబిరం ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 50 ఏళ్ల పైబడ్డ వారికే కీళ్లనొప్పుల వచ్చేవని నేడు మారిన పరిస్థితులలో 25 ఏళ్లకే చాలామందికి కీల వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 2008 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 7 కోట్ల మంది కీల వ్యాధితో బాధపడుతున్నారని మనం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో కూడా 1.20 వేల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు ఒక నివేదిక ఉందని తెలిపారు. ఇప్పటికీ కీల వ్యాధి వస్తే ఆపరేషన్లకు ప్రజలు భయపడుతున్నారని ఈ వ్యాధికి మందు లేదు మార్పు రాదన్నారు. చివర 12వ రోజు 10 ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆస్పత్రి డైరెక్టర్ ఆర్ రామ్ రెడ్డి, పి ఆర్ ఓ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

నవతెలంగాణ- పెబ్బేరు
ఈనెల 29న వనపర్తి జిల్లా లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసి బహిరంగ సభలో పాల్గొన్న ఐటీ పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావు పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ టిఆర్ఎస్ సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం కేటీఆర్ పర్యటనను పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు దిలీప్ కుమార్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపనలు

నవతెలంగాణ- వీపనగండ్ల
వనపర్తి కొత్తకోట మధ్యలో సంకిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం రోజు 10 గంటలకు రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఫ్రీ యూనిక్ కంపెనీ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మండల ఉద్యమ శాఖ అధికారి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మం డలంలోని ఆయా గ్రామాలలో ఆయిల్ ఫామ్ నాటిన రైతులు, కొత్తగా నాటాలనుకున్న రైతులు కార్యక్రమానికి హాజరుకావాలని రైతులకు సూచించారు.

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ- ఆత్మకూర్
అమరచింత పట్టణంలో గురువారం ఉమ్మడి మండల వైద్యాధికారి డాక్టర్ శరత్ గారి ఆదేశం ప్రకారం పట్టణంలోని రెండో వార్డు నందు మున్సిపల్ , వైద్య శాఖ వారి అధ్వర్యంలో పరిశుద్ధత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు వర్షాకాలంలో దోమలు ఈగలు వలన కలుషిత ఆహారం నీరు తీసుకోవడం వలన రోగాలను బారిన పడే అవకాశం ఉండదని, కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మంగమ్మ, వార్డు కౌన్సిలర్, వైద్య ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్ ,కృష్ణయ్య మునిసిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీరం సమక్షంలో
బొల్లారం గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

వీపనగండ్ల : మండల పరిధిలోని బొల్లారం గ్రామ సర్పంచ్ పద్మ పాపయ్య కొల్లాపూర్ లోని క్యాంపు కార్యాలయంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారికి కండువా కప్పి బారాస పార్టీలోకి ఆహ్వానించారు. బొల్లారం గ్రామ సర్పంచ్ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వర్గీయులు కావడంతో మండలంలో ఇంకా పలువురు చేరే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు పలువురు ఉన్నారు.

30న మండల సర్వసభ్య సమావేశం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 30వ తేదీన శనివారం రోజు 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచ్లు, తూముకుంట సింగిల్ విండో చైర్మన్, మండల రైతు బంధు అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరి హాజరుకావాలని కోరారు

నేడు వనపర్తికి మంత్రి కేటీఆర్ రాక

వీపనగండ్ల : వనపర్తి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర ఐటీ పురపాల శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదగా భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా పాలిటెక్నిక్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కమలేశ్వరరావు, జెడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ వేరువేరుగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత యువకులు ముందుకు సాగాలి



నవతెలంగాణ -మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ.బ్రిటీష్ పాలకులకు ఎదురు నిలిచిన ఎకైక వ్యక్తి సర్దార్ భగత్‌సింగ్ అన్నారు. భరతమాత విముక్తి కోసం విజయమో, వీర మరణమో అంటూ యువతను ఉత్తేజపరిచి ఉరికొయ్యను ముద్దాడిన మహోన్నత విప్లవకారుడు భగత్‌సింగ్.మన దైనందిన జీవితంలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాడు భగత్ సింగ్. స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన యోధులలో ఆయన ప్రద:ముడు. భగత్‌సింగ్ పోరాటం స్వాతంత్ర్యోద్యమ స్వరూప స్వభావాలను నిర్దేశించడమే కాకుండా లౌకిక, జాతీయ వాదాలకు నిర్దిష్టమైన నిర్వచనాలను నిర్దేశించింది. సామ్రాజ్య వాదులను దేశ నుంచి వెళ్ల గొట్టడం, బూర్జువా ,భూస్వామ్య శక్తుల నుంచి దేశ ప్రజలను విముక్తం చేయడం స్వాత ంత్ర్యోద్యమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, ఈశ్వర్, నందు,రాము పాల్గొన్నారు.

నేడు హన్వాడకు మంత్రి రాక

నవతెలంగాణ- హన్వాడ
మండలంలో శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ మరేపించనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ఎంపీపీ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. షేక్పల్లి ఎల్లం బై తండా కిష్టం పల్లి కిష్టం పల్లి గేట్ తాండ, మునిమోక్షం, మాదారం యారంపల్లి, నాగమ్మ తండా, గ్రామాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

- ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్

నవతెలంగాణ- మిడ్జిల్



దేశంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీదారని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఎన్ఎస్‌యూఐ గా మండల అధ్యక్షుడు ప్రకటించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్‌కు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవికి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎర్ర శేఖరుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుద రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండలంలో అన్ని గ్రామాలు తిరిగి బలపేతం చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కృతజ్ఞత చాటుకుంటామని తెలిపారు.

జడ్చర్లలో కాంగ్రెస్ ఖాళీ

- ఖాళీ అవుతున్న కాంగ్రెస్ కుండా
- వేడెక్కుతున్న కారు.
- అయోమయంలో కార్యకర్తలు.
- ఎవరి దారి ఎటు.



నవతెలంగాణ - బాలానగర్
మహబూబ్‌నగర్ జిల్లాలో అందరి చూపు జడ్చర్ల వైపు ఉంది. కాంగ్రెస్ పార్టీ నుంచి కార్యకర్తలు కారులో ఎక్కటంతో కారు వేడెక్కుతుంది. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాపేట, జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన యువకులు టీఆర్ఎస్ అభివృద్ధి చూసి రోజుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీల కారులో కాండువ కప్పుకుంటున్నారు. లక్ష్మారెడ్డి వచ్చిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానిస్తున్నారు. కారులో ఇప్పటికే బరువై తహతహలాడుతుంది. కాంగ్రెస్, బీజేపీ నుంచి ప్రతిరోజు ఏదో ఒక మండలం నుండి వందల మంది లక్ష్మారెడ్డి సమక్షంలో కారులో చేరుతున్నారు. గతంలో జడ్చర్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, జనంపల్లి అనిరుద్ రెడ్డి. టికెట్ కోసం పోటాపోటీ పడేవారు. ప్రస్తుతం జనంపల్లి అనిరుద్ రెడ్డికి జడ్చర్ల టికెట్ ఖాయం కావటంతో కొంతమంది కార్యకర్తలు నిరుత్సాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను చూసి యువకులు కులసంఘాల నాయకులు లక్ష్మారెడ్డి నాయకత్వంలో జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి పనులను చూసి చేరుతున్నారు.

రక్తదానం ప్రతి ఒక్కరూ చేయాలి : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మన చుట్టూ జరిగే అనేక ప్రమాదాలు, అత్యవసరాల కోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, న్యూ టౌన్ లోని షాలిమార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర వేళల్లో రక్తదానాన్ని మించిన గొప్ప కార్యక్రమం లేదని మంత్రి పేర్కొన్నారు.తల సేమియా వ్యాధి బారిన పడిన రోగులకు రక్తదానం ఎంతో అత్యవసరమని ఆయన తెలిపారు.గతంలో రక్త నిల్వలు లేక రక్తం అవసరమైన రోగులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని... ప్రస్తుతం రక్తదాతల వల్ల అలాంటి దుస్థితి లేకుండా చేయగలిగామని ఆయన అన్నారు. రక్తదాతలు స్వచ్ఛందంగా జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్, జనరల్ హాస్పిటల్ కు రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కన్స్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్



రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, రైతుబంధు కమిటీ జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, రఫీక్ పటేల్, ఇబ్రహీం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం: కేవీపీఎస్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా స్ఫూర్తితో దళితుల హక్కుల సాధన కోసం , వారిపై జరుగుతున్న దాడులను నిలువరించడానికి పోరాటాలు మరింత ఉధృతంగా చేయాల్సిన అవసరం ఉందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల కురుమయ్య అన్నారు. గుర్రం జాషువా 128 వ జయంతి ని కేవీపీఎస్ మహబూబ్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత పాలమూరులోనీ అంబేద్కర్ విగ్రహం ముందు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ సత్యం, ఆదివిష్ణు వర్ధన్, పట్టణ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

జడ్చర్ల : నవయుగ కవి చక్రవర్తి, బహుజన కవి యోధుడు "గుర్రం జాషువా" గారి 128వ జయంతి ని పురస్కరించుకొని అంబేద్కర్,గాంధీ చౌరస్తా కావేరమ్మపేట మలుపు దగ్గర ఆయన చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు రజక సంఘము జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, సామజిక వేత వడ్లని శేఖర్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్,26వ వార్డు కౌన్సిలర్, ఆలూరి శశికిరణ్, బిఎస్పి నాయకులు, తప్పేటివిజయ్ కుమార్,రాఘవేందర్, మోజెష్, చంద్ర కాంత్,దేపల్లి రామ్,అమర్ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గుర్రం జాషువా తన కవిత సమాజంలోని చెడును చీల్చి చెండాడారని నాయకులు అన్నారు. గురువారం తెలంగాణా ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో మహబూబ్ గర్ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 28న కవికోకిల ,కవి సామ్రాట్ గుర్రం జషువా 128 జయంతి సందర్భంగా కవి సమ్మేళనం , సనాతన ధర్మం-శ్రామిక ధర్మం అనే అంశాల పై టి.పి.స్ కే జిల్లా కన్వీనర్ వి. కురుమూర్తి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు మరియు తెలంగాణ సాహితీ సలహా దారుడు పరిమల్ మాట్లాడుతూ గుర్రం జాషువ తన కవిత్వంతో సమాజంలోని చెడును చీల్చి చెండారారన్నారు. సమాజంలోని తన కవిత్వంతో అట్టడుగు వర్గాలకు





చెందిన దళితులు,బలహీన వర్గాలు పేద వర్గాలను చైతన్యం చేశారన్నారు. సనాతన ధర్మం పేరుతోటి దళితులను అంటరాని వారిగా చూస్తూ ఎలాంటి విద్య వైద్యం ఉపాధి తదితర సౌకర్యాలు దక్కకుండా అగ్రవర్ణాలు అడ్డుపడుతున్నారని అన్నారు. దేశ సంపద సృష్టిస్తున్న శ్రామిక వర్గానికి ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఈ సనాతన ధర్మం అడ్డుకుంటుందన్నారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలకు నష్టం చేయడం తప్ప మేలు చేసే పరిస్థితి లేదన్నారు. ఇకనైనా సనాతన ధర్మం పేరుతో మోసం చేసేవారిని మనమంతా అడ్డుకోవాలని, కలిసికట్టుగా ఎదుర్కోవాలని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన్, కవి లక్ష్మణ్ గౌడ్ జిల్లా అధ్యక్షులు ఖాజా మైనుద్దీన్ ప్రమోద్, బస్వ లింగప్ప ,మహిళా కవులు జమున, పద్మావతి, ఐద్వా మహబూబ్నగర్ పట్టణ కార్యదర్శి వి పద్మ, దేవదానం, భాసిత్ తమ కవిత్వాలను ఉపన్యాసాలను గావించారు. టిపిఎస్‌కే నాయకులు కుర్మయ్య ,బాలచంద్రుడు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలివ్వాలి: సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్ అన్నారు. గురువారం వైఎస్ కాలేజీ ముందల కొనసాగుతున్న ఆశ వర్కర్ల నిరసన సమ్మె నాలుగో రోజుకు చేరిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఆశా వర్కర్లకు 18 వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా పరిష్కరించాలని ఆయన అన్నారు. అందుకే తక్షణమే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల రాష్ట్ర నాయకురాలు సాధన, భాగ్య,సునీత,యాదమ్మ ,పద్మ, సౌజన్య ,చంద్ర రేఖ, తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : ఆశా వర్కర్లకు పారితోషకం వద్దు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమ్మెలో భాగంగా, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చెవులో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సుగుణమ్మ, లక్ష్మమ్మ యాదమ్మ, నర్మదా, రాజేశ్వరి, తిరుపతమ్మ ,నాగమణి, లక్ష్మి, యాదమ్మ రాధిక ,పుష్ప,సునీత,వరలక్ష్మి,చంద్రకళ ,స్వర్ణలత, సంతోషి, స్వప్న, విజయలక్ష్మి, చెన్నమ్మ ,అంజమ్మ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. గురువారం ఆశ వర్కర్ల అందరూ చెవిలో పువ్వులు పెట్టుకుని ప్రత్యేక నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు లక్ష్మీ విజయలక్ష్మి మాట్లాడారు.. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం తెలుసుకుని వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుమతమ్మ అరుణ వనజాక్షి తిరుపతమ్మ తో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





జడ్చర్ల: ఆశా కార్యకర్తలకు వేతనం18 వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఆశ కార్యకర్తల నిరవధిక సమ్మె 4వరోజు లో భాగంగా చెవులోపువ్వు పెట్టుకొని నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య , జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ వచ్చింది కేవలం పాలకులు కాంట్రాక్టర్లు బతకడానికే కానీ పేద ప్రజలకు న్యాయం జరగడంలేదని వారు ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆరోగ్య భీమా 10 లక్షల ఇవ్వాలని పదవి విరమణ తర్వాత వట్టి చేతులతో ఇంటికి పంపించకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శివ లీల, నర్సమ్మ ,పద్మ ,సుగుణ, సారిక ,లక్ష్మీ, వసంత, శ్యామల, సుధారాణి ,నరసమ్మ పాల్గొన్నారు.

విశ్వనరుడు గుర్రం జాషువా..!



వనపర్తి : నవయుగ కవి చక్రవర్తి, విశ్వనరుడు గుర్రం జాషువా అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని జిల్లాకు చెందిన ప్రముఖ కవులు వ్యాఖ్యానించారు. గురువారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, తెలంగాణ సాహితీ వనపర్తి జిల్లా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జెడ్పీహాల్లో గుర్రం జాషువా 128 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, శంకర్ గౌడ్, డి.కృష్ణయ్య, టీపీఎస్ జిల్లా అధ్యక్షులు, అయోధ్య రాములు, అధ్యక్షత వహించగా, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డి ప్రవీణ్ కుమార్, పంచిత్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గిరిరాజాచారి, రిటైర్డ్ ఉద్యోగుల రామన్ గౌడు, నాగేంద్రంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. గురువారం మధ్యాహ్నం మూలమల్ల గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి మహర్షి దేవాలయ కాంపౌండ్ నిర్మాణానికి, అలాగే సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలోని గణేష్ విగ్రహ మండపాన్ని దర్శించుకుని మొట్లంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి, మరియు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్ గాయత్రి రవికుమార్, వైస్ ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మూలమల్ల గ్రామ సర్పంచ్ ప్రశాంతి రాజు, సర్పంచ్ ఎంపీటీసీలు, ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, వివిధ ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

వనపర్తి : రాంకీ ఫౌండేషన్, పరివర్తన క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 8,9,10 తరగతులు మరియు ఇంటర్ పాస్/ ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్యూరిటీ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పరివర్తన క్రియేటివ్ ఫౌండేషన్ సెంటర్ గద్దె భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు హైదరాబాదు నందు మహేశ్వరంలో ఉచితంగా ఒకవారం శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. 8 గంటలు పని చేసిన వారికి రూ. 14,000 రూపాయలు జీతాలు ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత ఉన్నవారు క్రింద సూచించిన లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు రిజిస్ట్రేషన్ లింకు. ...... సంప్రదించాలన్నారు. ఇంకా సందేహాలు ఉంటే ఫోన్ నెంబర్ 9542433427ను సంప్రదించాలని సూచించారు.

'రోడ్డ విస్తరణ బాధితులకు నష్టపరిహారమివ్వాలి'

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు నుండి వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించాలని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పురపాలక కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు నాయకులు విజయ వర్ధన్ రెడ్డి వెంకట్ రాములు, రంజిత్ కుమార్లు మాట్లాడారు. లబ్ధిదారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించామన్నారు. అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ఇల్లు కోల్పోతున్న లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా జేసీబీ లతో ఇళ్లను కూల్చివేయడం సరైనది కాదన్నారు. బుధవారం లబ్ధిదారులు ఇల్లు కూల్చివేస్తున్నందుకు నిరసనగా వనపర్తి రోడ్డుపై బైఠాయించి అందోళన చేశారని అందుకు కాంగ్రెస్ పార్టీ వారికి మద్దతు తెలిపిందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే మున్సిపల్ అధికారులు 11 మంది కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్కీ డిప్ లో కూడా అధికారులు అన్యాయం జరిగిందని వాటిపైన జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఎల్లస్వామి, నాయకులు సత్యనారాయణ, ఎండి షకీల్, రాములు యాదవ్, సాయి గౌడ్, పవన్ గందం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా సమస్యలకు మంత్రులు పరిష్కరించాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అంజనేయులు



వీపనగండ్ల : వనపర్తి జిల్లాలో నెలకొన్న సమస్యలను మంత్రులు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అంజనేయులు డిమాండ్ చేశారు. వీపనగండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సాగు చేస్తున్న బీసీ ఎస్సీలకు కూడా పట్టాలి ఇవ్వాలన్నారు. కలెక్టరు, ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి తమ తరతరాల సాగు భూములను పేదలకే వారికి నేటికీ ఇవి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వలేదన్నారు రుణమాఫీ ఇవ్వకున్న తిరిగి రైతాంగానికి బ్యాంకు అధికారులు అప్పులు ఇవ్వడం లేదన్నారు వీపనగండ్ల ఐఓబీ బ్యాంకులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కృష్ణా నది తీర వెంట భూములకు నాటి పట్టాదారు వారసులకే ఎక్విల్ పట్టాలి ఇవ్వాలని పి ఆర్.ఎల్.ఐ ప్రాజెక్ట్ ప్రారంభం మూలంగా తగ్గాయన్నారు ప్రాజెక్ట్ రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి ప్రాజెక్టు కాలువల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి భూ సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు దాన్ని సంగాలు ఏర్పడే ముందు దరఖాస్తులు అవుతున్న నేపథ్యంలో ఒకసారి కూడా బ్యాంకు రుణమాఫీ మహిళల, వ్యవసాయ కూలీల కు కూడా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం పరిశ్రమల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం జిల్లా కేంద్రానికి వస్తున్న ఐటీ పురపాల శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రెడ్డి నిరంజన్ రెడ్డి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వికలాంగులు పెన్షన్ 10 వేలకు పెంచాలి



వనపర్తి : వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలని, ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్‌పీఆర్ డి రాష్ట్ర కార్యదర్శి ఎం అడవయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్లో ఎన్ పి ఆర్ డి మరియు ఐకేపీ వనపర్తి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టాన్ని అమలు చేయాలని, కేరళ వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై అక్టోబర్ 9న హైదరాబాద్ లో జరిగే వికలాంగుల మహాధర్నా జయప్రదం చేయాలని జిల్లాలోని వికలాంగులకు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారన్నారు. 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాల ప్రకారం 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా వికలాంగుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి మధుబాబు, జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి, కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, రేణుక, ఉమాదేవి, లక్ష్మి ప్రభాకర్ శెట్టి, మంగమ్మ, కృష్ణవేణి, చెన్నయ్య, సుమలత, కళావంద, రాములు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్- నబీ



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు, మున్సిపల్ కేంద్రంలో మిలాద్ ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జాగరణ చేసి గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మైనార్టీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు జామా మస్జిద్ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీష్ ఆధ్వర్యంలో నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి స్థానిక మసీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చుక్క మహేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు సర్వం సిద్ధం

• మంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్





నవతెలంగాణ వనపర్తి

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వనపర్తి జిల్లా పర్యటనకు సర్వం సిద్ధం అయినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి వివరించారు. సెప్టెంబర్ 29న ఉదయం రాష్ట్ర ఐ.టి, మున్సిపల్ శాఖ మంత్రి వనపర్తి జిల్లాకు చేరుకొని రూ. 669.67 కోట్ల విలువ గల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న సందర్భంగా గురువారం ఉదయం కలెక్టర్ ఆదనపు కలెక్టర్ తో కలిసి జిల్లాలోని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించి అన్ని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రితో ఏర్పాట్ల పై చర్చించారు. ఏమైనా మిగిలిపోయిన పనులు ఉంటే సాయంత్రం లోగా పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. అన్ని ఏర్పాట్లు సజావుగా జరగాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ 29న దాదాపు ఉదయం 10.30 వరకు సంకిరెడ్డి పల్లి దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలం వద్దకు చేరుకుంటారని తెలిపారు. మొదటగా సంకిరెడ్డిపల్లి కొత్తకోట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తారు. బుగ్గ పల్లి తండా పెద్దమందడి వద్ద 425.00 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ 75 యం.ఎల్.డి సామర్థ్యం కలిగిన డబ్ల్యూటీపీ ప్రారంభోత్సవం చేస్తారన్నారు. రాజపేట వద్ద 5.08 కోట్లతో 4 బ్లాకుల్లో నిర్మించిన 96 రెండు పడక గదుల ఇళ్ల ప్రారంభోత్సవం జిపిలీ గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం జరుగుతుంది. అనంతరం 0.75 కోట్లతో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పక్కన నాగవరం శివారులో ప్రొఫెసర్ జయశంకర్ గౌడ్ గార్డెన్ ను ప్రారంభోత్సవం చేస్తారు. 2.80 కోట్లతో నిర్మించిన ఉద్యా హార్, శాకిభాన భవనాన్ని, 1.25కోట్ల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ మరియు అనుబంధ భవనం ప్రారంభోత్సవం చేస్తారు. 1.02 కోట్లతో నిర్మించిన మూసాని పరీక్షల ప్రయోగా శాల, 2.75 కోట్లతో నిర్మించబడే బి ఎస్సి అగ్రికల్చర్ కళాశాల కు శంకుస్థాపన చేయనున్నారు. 0.50 ఐ.టి హబ్ కు శంకుస్థాపన చేయనున్నారు. 0.50 కోట్లతో నిర్మించబడిన జంతు సంరక్షణ యూనిట్ ను ప్రారంభిస్తారు. వనపర్తి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కృష్ణ దేవరాయ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహల నిర్మాణానికి రూ. 22 కోట్లు శంకుస్థాపన చేస్తారు. పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం పనులకు, పాలిటెక్నిక్ బాలుర, బాలికల వసతి గృహాలకు శంకుస్థాపన చేయనున్నారు. కోటి రూపాయలతో నిర్మించబడిన సురవరం ప్రతాపరెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. 2 కోట్ల రూపాయలతో నిర్మించబడే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనమునకు శంకుస్థాపన చేయనున్నారు. 15.50 కోట్ల రూపాయలతో నిర్మించబడిన పీర్ల గుట్ట దగ్గర రెండు పడక గదుల 296 ఇండ్లు ప్రారంభోత్సవం చేయనున్నారు. 5.75 కోట్లతో నూతనంగా నిర్మించబడిన సురవరం సాహితీ కళాభవనం, రూ. 20 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభోత్సవం చేస్తారు. 48.50 కోట్లతో వనపర్తి నుండి పెబ్బేరు కు పోయే బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేయనున్నారు. 73 కోట్ల అంచనా వ్యయంతో బైపాస్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైన్స్ కు15 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయనున్నారు. కోటి రూపాయలతో నిర్మించబడిన సెగ్రిగేషన్ షెడ్, రూ. 25.52 కోట్ల వ్యయంతో బాలుర, బాలికల కొరకై సీఎంఈటీఎస్ హాస్టల్ భవనము నకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4.00 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలియజేశారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



అక్టోబర్ 5న ఢిల్లీ ర్యాలీని జయప్రదం చేయండి : ఐద్వా

వనపర్తి : మహిళా హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 5వ తేదీన ఢిల్లీలో చేపట్టే ర్యాలీని జయప్రదం చేయాలని ఐద్వా నాయకురాలు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం జాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయి లీల, పద్మ, అలివేలు, శాంత, రమ, తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సంక్షేమం కోసమే భవన ఏర్పాటు

మదనాపురం : హమాలీల సంక్షేమం కోసమే భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వైస్ ఎంపీపీ మూలమళ్ల యాదయ్య తెలిపారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో గురువారం హమాలీల భవనానికి స్లాబ్ వేసిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి జమ్ములు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వీర్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఉపసర్పంచ్ సుజాత, హమాలీ సంఘం అధ్యక్షులు యుగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

వీపన గండ్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంక గోపాల్ అన్నారు మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏ ఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు శివ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంక గోపాల్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పానగల్ మండల కార్యదర్శి కురుమయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి చర్మా రెడ్డి, తెల్ల రాఘవ్యే గ్రామ శాఖ కార్యదర్శి సురవేందు, సీనియర్ నాయకులు కృష్ణయ్య వాడ్ నెంబర్ శివ లీల, సుజాత లచ్చమ్మ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డిప్ ద్వారా ఇండ్ల ఎంపిక : ఎమ్మెల్యే

మదనాపురం : ప్రజల సంక్షేమం కోసమే కేసీఆర్ ప్రభుత్వం ఆరాటపడుతుందని, లబ్ధి పొందిన ప్రతి కుటుంబం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో నిర్మించిన 136 డబుల్ బెడ్ రూంల ఇండ్లకు మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం నాడు లబ్ధిదారుల చేత లక్కీ డిప్ నిర్వహించారు. కేటాయించిన ఇండ్ల వివరాలను అధికారులు వారికి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆల మాట్లాడారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని, ప్రజల సంక్షేమం కొరకు పాలకుల చేతిలో ఆయుధముగా ఉండేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ అబ్రహం లింకన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, మాజీ అధ్యక్షులు వెద్ద రాములు, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో అంగన్వాడీల నిరసన





వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు వంటావార్పు చేపట్టి నిరసన చేపట్టారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చేపట్టిన అంగన్వాడీల ఉద్యోగుల సమ్మె గురువారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని సిఐటియూ , సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, జిల్లా సహాయ కార్యదర్శులు సూర్యవంశం రాము, మద్దిలేటి, ఎన్.రాములు , జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, సుమతి, జ్యోతి ,శారద, అరుణ నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ రమాదేవి, సునంద, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత 18 రోజులుగా అంగన్ వాడి ఉద్యోగులు పెబ్బేరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చేస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకటరాములు యాదవ్, జిల్లా సెల్ మాజీ అధ్యక్షుడు గందం రాజశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గందం రంజిత్ కుమార్, మాజీ జిల్లా సెల్ నాయకులు రాములు యాదవ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ చంద్ర శేఖర్, మాజీ మన్యం, టౌన్ యూత్ అధ్యక్షుడు సాయి గౌడ్, టౌన్ ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, నాయకులు వినయ్, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం 18వ రోజు సమ్మె చేసిన అంగన్వాడీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను తప్పుడు పట్టిస్తోందన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో పర్మినెంట్ చేశారని కర్ణాటక, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్ లు ఇ ప్రభుత్వాలు నాలుగు లక్షల ఐదు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పిస్తున్నాయని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, మండల అధ్యక్షు రాలు పసల కుమారి, నిర్మల, సావిత్రి, విజ్ఞా రూప, రేవతి ప్రసన్న, సువర్ణ, ప్రేమలత, సుజాత, పార్వతి, అనసూయ, సత్యమ్మ భాగ్య తదితరులు పాల్గొన్నారు.



పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు Md.Jamil S/o Md.Abdul Majeed, వారికి ఇచ్చిన LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందున కావున ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 31-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

All that the property of plot No.69 in Sy.No 569/E1,569/E2,569/E3 an extent 133.33 Sq.yards, situated at Wanaparthy town & Dist., bounded by :
East: 20'-00" Feet Road
West: plot no 72
North: plot no.68
South: plot no.70

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు Akuthota Goutham S/o Venkateshwarlu @ A.Venkateshwarlu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 31-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.2-48, total extent 186.6 sq.yards, RCC roof plinth area 100 sq.fts., situated within the limits of Telkapally Village, Telkapally Mandal, Nagarkurnool dist., bounded by :
East: open place of Chakali Sathyam
West: G.P. Road
North: plot of C.Niranan
South: open place of Ettanna

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

ప్రజలకిచ్చిన హామీలను పట్టించుకోరా..?

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



వనపర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది న్నర సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వానికి పట్టింపు ఉందా అని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర ఏళ్లు గడిచిందన్నారు. వనపర్తి జిల్లాలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కానీ పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ కు సంబంధించి నియోజకవర్గంలో వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట మండలం మిరాసిపల్లి, మదనాపురం మండలం కొత్తపల్లి కొన్ని యపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేపట్టిందన్నారు. తిరుమలాయపల్లి లో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట మండలాల్లో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దళితులకు 15 శాతం, గిరిజనులకు 7 శాతం, మైనార్టీలకు 10 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వమే విధి విధానాలను రూపొందించింది అన్నారు. వనపర్తి పట్టణంలో దళితులు, మైనార్టీ, కులవృత్తుల వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లేక కిరాయి ఇండ్లలోనే ఉంటున్నారని చెప్పారు. వారందరికీ డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, ఆత్మకూరు, అమరచింతలో ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మాణం జరగలేదన్నారు. ఇలా కొన్ని మండలాలు పెండింగ్లో ఉండగానే గృహలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు ఇస్తామని ప్రకటించారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక ఇంటికి రెండు గదుల నిర్మాణం చేపట్టాలంటే 15 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. అలాంటి పరిస్థితిలో మూడు లక్షలు మూడుసార్లు ఇవ్వనుండడం పేదలను ప్రభుత్వం ప్రమోట్ చే నెట్టవేయడమేనని విమర్శించారు. గిరిజనులకు పంపిణీ చేసిన పోడు భూముల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. జిల్లాలో 5500 ఎకరాలు సాగులో ఉండగా, కేవలం 311 ఎకరాలకు మాత్రమే హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. సాగులో ఉన్న గిరిజనులు అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సమస్యలను పరిష్కరించని కుండా ఎన్నికలకు వెళ్లడం సరికాదని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు M.Eshwaraya S/o M.Gopal, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 30-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Plot no.B-13 with plot area 133.33 Sq. yards in sy.no.153/a,153/a8,153/a6,153/a,153/a,153/a,151/a, situated at Sankired dypally village Kothakota mandal, Wanaparthy dist., bounded by :
East: plot no.B-13.
West: 20 feet road
North: plot no.B-12.
South: plot no.B-14.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు Bodhani Goutham Raju S/o Late Bodhani Balaraju, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 30-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Schedule-1
Dismantled Residential house No.4-109 in which some extent, total extent 220 sq.yards, in sy.no.107 situated within the limits of Tadiparthy Village, Gopalpet Mandal, Wanaparthy dist., bounded by :
East: plots of B.Goutham Raju &B.Ravi Teja
West: plot of B.Ravi Teja
North: House of A.Shankaraiah
South: 20 feet road

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం18 వేలు ఇవ్వాలి: సీఐటీయూ



నవతెలంగాణ - వనపర్తి

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మారెమ్మకుంటలో చేపట్టిన ఆశ కార్యకర్తల ఆందోళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు అనేక పని ఒత్తిడి తట్టుకొని నిత్యం సేవలు అందిస్తున్నారన్నారు. కనీస వేతనం 18000 రిలీజ్ చేయాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం వహిస్తూ అందరిని రోడ్ల మీద పడేయడం ప్రభుత్వానికి తగదన్నారు. కనీస వేతనం రూ.18000 వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే చర్చించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. అసంఘ మహిళా కేసులు చేసిన పనికి బిల్లులు ఇవ్వకుండా కమ్మలు ఎంద చెట్టడం న్యాయం కాదని చేశారు. ఆశా కార్యకర్తల సమ్మె రోజు రోజుకీ ఉధృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఆదివాసుల ఘోష ఆలకించుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత, జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, గోపాలకృష్ణ, ఎస్.రాములు, మద్దిలేటి , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గిరిజ , భాగ్యలక్ష్మి, దేవమ్మ, శ్యామల తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు B.Alivelu W/o B.Srinu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 31-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.1-109, total extent 338.31 sq.yards, RCC roof plinth area 2728 sq.fts., situated within the limits of Marikal Village, Peddakothapally Mandal, Nagarkurnool dist., bounded by :
East: House of Shankar
West: House of Ramudu
North: Road
South: House of Srisailam

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు Rathlavath Suresh S/o Rathlavath Basha, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 31-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.1-50, total admeasuring 115.11 sq.yards, RCC roof plinth area 460 sq.fts., situated within the limits of Nagulapally Village, Kodair Mandal, Nagarkurnool dist., bounded by :
East: House of Mudavath Lachya
West: House of Rathlavath Ravi
North: GP CC Road
South: plot of Rathlavath Soni

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు Theneti Buchamma W/o Theneti Mannem, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనఖా గల ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినందు కావున ఆస్తి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్ లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుండి 29-09-2023 నుండి 31-09-2023 వరకు మాయొక్క నందు గాని లేదా మాక్లయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.1-157, total extent 197.33 sq.yards, RCC roof plinth area 437 sq.fts., situated within the limits Peddagudem Village, Wanaparthy Mandal, Wanaparthy dist., bounded by :
East: road (soli)
West: House of Narsimh Goud
North: House of Uppari Chunna Kisti
South: House of Chakali Srinivasulu

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760



జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలకు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

అచ్చంపేట రూరల్ : ఆక్స్ఫర్డ్ స్కూల్‌కు చెందిన 13మంది విద్యార్థులు జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక కావడం అభినందనీయమని అచ్చంపేట ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నిర్వహించబడిన జిల్లాసాయి వాలీబాల్ టోర్నమెంట్లలో ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడలకు 13మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా ఆనందాన్ని కలిగించందన్నారు. అండర్-14 విభాగంలో అమ్మాయిలు, అబ్బాయిలు మొదటి బహుమతి, అండర్-17 విభాగంలో అమ్మాయిలు రెండవ బహుమతి సాధించారన్నారు. ఇట్టి క్రీడలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

కోడేరు : మండల పరిధిలోని కర్రెన్న బావి తండాలో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యేకి తండా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మీ తండాకు రోడ్డు, బ్రిడ్జి పూర్తి అయితే మీ తండా అభివృద్ధి చెందుతుందన్నారు. కరోనా సమయంలో ఏ లీడరు వచ్చాడో లేదో నాకు తెలియదు కానీ నేను మాత్రం మీ తండాకు రెండుసార్లు వచ్చాను. ఈ బ్రిడ్జ్ కావాలని నా దృష్టికి తీసుకురాగా నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రెండుకోట్ల పదిలక్షల నిధులను మంజూరు చేయించానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చిరామ్ నాయక్, ప్రజాప్రతి నిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



అచ్చంపేట రూరల్ : మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు గురువారం అచ్చంపేట పట్టణంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సిద్ధిక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపికయ్యాడనీ, ముస్లిములందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడిందనీ తెలిపారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే తను జన్మించిన రోజున ఆయనను స్మరించుకుంటూ మిలాద్-ఉన్-నబీ పండుగను జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో ముస్లీం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

పంచగవ్య తయారీపై రైతులకు అవగాహన

తిమ్మాజిపేట : మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో రావేఫ్ విద్యార్థినులు పంచగవ్య తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ బకెట్లో నెయ్యి ఒక లీటర్, ఐదు కేజీల ఆవు పేడ వేసి కలుపుకోవాలన్నారు. ఈ మిశ్రమాన్ని మూడు రోజుల పాటుగా ప్రతిరోజు రెండు నుంచి మూడు సార్లు కలిపి, తరువాత ఈ మిశ్రమంలో రెండు లీటర్ల పెరుగు, ఆవు పాలు రెండు లీటర్లు, ఆవు మూత్రం మూడు లీటర్ల, చెరుకు రసం మూడు లీటర్లకు, కొబ్బరి నీళ్ళు మూడు లీటర్లు, అరటి పండ్లు 12 వేసుకొని కలుపుకోవాలి. 20 రోజుల తరువాత దీనిని పొలంపై పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. ఇది కోళ్లలో మాంటీ బయాటిక్స్ బదులుగా దీనిని గోత్ ప్రమోటర్ వాడుకోవచ్చని తెలిపారు. అలాగే ఒక లీటర్ పంచగవ్య తయారికి కేవలం రూ.18 మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రావేపు విద్యార్థులు దీప్తి, మన్విత, బి.దివ్య, దీపిక గ్రామస్తులు ఉన్నారు.

'పార్టీలకు అతీతంగా గృహలక్ష్మిలు ఇవ్వాలి'

పదర : అర్హులైన అందరికీ గృహలక్ష్మి ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏఆర్.యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీఆర్ఎస్ వాళ్లకే గృహలక్ష్మి ఇల్లు ఇవ్వడం సరికాదన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్‌కు సంబంధించిన నాయకులకు గృహలక్ష్మిలు, దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాలను ఏకపక్షమంగా కాకుండా నిరుపేద కుటుంబాలకు అందజేయాలన్నారు. ఈ పథకాలను అర్హులకు అందకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోక, ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి జెడ్పిటిసి నుంచి మామూలు కార్యకర్తల వరకు బీఆర్ఎస్‌నీ వీడి కొల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ అధ్వర్యంలో టిపిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మెన్ బుడుగ శ్రీనివాసులు, మారెడ్ మాన్ దీన్నే ఎంపీటీసీ మంగమ్మ అంబ్రు నాయక్, పెద్దకార్పముల ఎంపీటీసీ కావాలి ఆంజనేయులు, కొత్త యపట్ల సర్పంచ్ దేవేందర్, కొత్త యాపట్ల ఉప సర్పంచ్ మల్లయ్య, మారెడ్ మాన్ దీన్నే ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, మరికల్ ఉప సర్పంచ్ బొల్లే జగన్ ,పెద్ద కార్పాముల ఉప సర్పంచ్ సొంటి ఎల్లయ్య, దేదినేనిపల్లీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మారెడ్ మాన్ దీన్నే మాజీ సర్పంచ్ అరవింద్, మైసమ్మ మాజీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దకొత్తపల్లి, కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్‌లు దండ చంద్రయ్య, ఎల్లస్వామి, బాలయ్య, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్‌లు బిఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు చేరారు. వీరిని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఒకపూరి విష్ణు, సీనియర్ నాయకులు గోపాల్ రావు, ఎంపీటీసీ దండు నరసింహ, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

కొల్లాపూర్ : సిఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సుపరిపాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యేకే మా మద్దతు అంటూ వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామ సర్పంచ్ పద్మమ్మ పాపయ్య గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎంఎస్.స్వామినాథన్ మరణం దేశానికే తీరని లోటు!

కందనూలు : సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త, భారతదేశ హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ మరణం విజ్ఞాన శాస్త్ర రంగానికి, వ్యవసాయ రంగానికి, భారత దేశానికే తీరని లోటని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ ఎం.ఎస్.స్వామినాథన్‌గా సుప్రసిద్ధులైన "మనకొంబు సాంబశివన్ స్వామినాథన్" మరణించటం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కోశాధికారి జె.బాల్‌రాజు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

మహాత్మాగాంధీ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

కందనూలు : అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక అవోప యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జీవిత చరిత్ర పుస్తకాన్ని గురువారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో రాష్ట్ర అవోప ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్ ఆవిష్కరించినట్లు అవోప అధ్యక్షులు లగిశెట్టి కోదండ రాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవోప ఆధ్వర్యంలో విద్యా, వైద్య, వైజ్ఞానిక, సామాజిక కార్యక్రమాలతో పాటు, మహాత్మాగాంధీ జీవిత చరిత్రకు సంబంధించి ఈనెల 30న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మహాత్మాగాంధీ జీవిత చరిత్ర పుస్తకాలు ఇచ్చి, చదివించి, వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. వ్యాసరచన పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అవోప మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కాబట్టి అవోప మిత్రులందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు వాస రాఘవేందర్, అవోప యూనిట్ కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీకాంత్, కోశాధికారి మహంకాళి ప్రకాశ్, ఉపాధ్యక్షులు కండె సాయిశంకర్, సహకార్యదర్శి పలబట్ల రాంమోహన్, వాస సంతోష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ముందుకు పోవడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే



వంగూరు : అభివృద్ధి పథంలో ముందుకు పోవడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని రంగాపూర్ తండా, అన్నారం, దిండి, చింతపల్లి, వంగూ రు, వెలుమలపల్లి, వెంకటాపూర్, సర్వారెడ్డిపల్లి తండా గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న గ్రామపం చాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఉల్పర గ్రామంలో నూతనంగా సబ్ స్టేషన్ రూ.2 కోట్ల 74లక్షలతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయ తీలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రతి గ్రామ పంచాయితీ 20లక్షల వ్యయంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి సారథ్యంలో కృషి చేస్తున్నా మన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం విజయసంకల్పంతో రాష్ట్రంలోనీ గ్రామపంచాయతీలన్నీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయన్నారు. రంగాపూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ, సర్పంచులు తార శ్రీజ, ఏ.లావణ్య, లక్ష్మమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ, లాలుయాదవ్, పిఏసిఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం.రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్యా నరసింహారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ హమీద్, రామకృష్ణారెడ్డి, ఎల్లాగౌడ్, విద్యుత్ శాఖ డీఈ, ఏఈ పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశాల నిరసన

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ తెలంగాణ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమ్మె 4వ రోజుకు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమ్మెకు మద్దతుగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధన్ పర్వతాలు గురువారం హాజరై మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికలను ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తాండూరు మీటింగులో మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఆశా వర్కర్లను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారనడం సిగ్గుచేటన్నారు. ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్ల కోరికల మేరకు వాళ్ల డిమాండ్ల పైన మాట్లాడుతున్నామని, ఇది మంత్రి గమనించారన్నారు. మంత్రి చెప్తున్న రూ.9,750 ఏ ఒక్క ఆశ వర్కర్ కూడా నెలకు కడుతలేవని ఎద్దేవా చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను



పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్, ఆశా వర్కర్లు విజయ, రజిత, అనూష, చంద్రకళ, పూలమ్మ, విజయ, సాలమ్మ గాయత్రి, కృష్ణా భాయి, బుజ్జమ్మ, పార్వతమ్మ, పద్మ, చంద్రకళ పాల్గొన్నారు.

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బాలమణి, పుష్ప, స్వప్న, భారతి, వరలక్ష్మి చంద్రకళ, కళావతి పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సల్వాది చంద్రకళ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాలుగవ రోజు ఆశ వర్కర్ల సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యకళ, వసంత, మాధవి, తిరుపతమ్మ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తలు నాలుగవ రోజు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, అదేవిధంగా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలన్నారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, చెన్నమ్మ, గౌరమ్మ, ఒకలా దేవి, గీత, దీప అరుణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. నాలుగవ రోజు ఆశ అవర్కర్లు ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, పీహెచ్సీ మండల అధ్యక్షురాలు రాణి, రేణుక, మాధవి, కరుణమ్మ, సుకన్య, సరిత, కృష్ణవేణి, సుమలత, నిరంజనమ్మ, బాలేశ్వరమ్మ, తిరుపతమ్మ, అరుణ, నీలమ్మ పాల్గొన్నారు.

వెల్దండ : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ఆశ కార్యకర్తలు గురువారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. 4వ రోజు సమ్మెలో భాగంగా బస్టాండ్ ఆవరణ ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న, యాదమ్మ, లక్ష్మమ్మ, మంగమ్మ ఉన్నారు.

కల్వకుర్తి : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు గురువారం కల్వకుర్తిలో ఆంజనేయులు మద్దతు తెలిపారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

- డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ

నవతెలంగాణ -కొల్లాపూర్

మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ మాట్లాడుతూ నేటికీ భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిస్తూ సంపూర్ణ స్వాతంత్రం వచ్చేవరకు నిరంతరం పోరాడుతామని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ అసలైన వారసులని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తార సింగ్, డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాజు, నందకుమార్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : మతోన్మాదంపై పోరాటం చేయడమే భగత్ సింగ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని, భగత్ సింగ్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని, భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహంలో భగత్ సింగ్ 116వ జయంతిని మండల అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు సైదులు, మండల అధ్యక్షుడు శివగౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కమిటీ సభ్యులు శివ, అంజి, బాలు, రాజేష్, సతీష్, శ్రీను పాల్గొన్నారు.



కందనూలు : లక్ష్మణాచారీ భవన్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య భగత్ సింగ్ చిత్ర పటానికి పులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జె నితిన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మారేడు శివశంకర్, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు స్టీఫెన్, శివ, ఆకాశ, మల్లేశ, తేజ, శివ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కందనూలు : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. 2022 మార్చ్ 15న ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.2వేల వేతనాలు వెంటనే అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. కాని సంవత్సరం కాలం గడుస్తున్నా ఇప్పటివరకు పెంచిన వేతనాలు అమలు చేయకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికుల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా అప్పులు తెచ్చి వంటలు చేస్తుంటే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించకుండా అధికారులు, పాఠశాల యాజమాన్యం మధ్యాహ్న భోజన కార్మికులపై అజమాయిషి చేస్తున్నారన్నారు. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్తగా మెనూ పెట్టడం సాధ్యం కాదని, కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్వతమ్మ, అలివేలమ్మ, చిట్టెమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, నరసమ్మ, అనురాధ, కృష్ణవేణి, మంగమ్మ శశికళ, అరుణ పాల్గొన్నారు.

తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ గురువారం సమ్మెలోకి వెళుతున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకురాలు డి.చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను ప్రారంభించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సరస్వతి, పుష్ప, గీతా, రాణి, లక్ష్మీ, దేవమ్మ, పద్మ, రాములమ్మ, ప్రశాంతి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



కందనూలు : జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి సయ్యద్ తారా సింగ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో శిథిలా వ్యవస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు తక్షణమే సొంత భవనం నిర్మించాలన్నారు. 5కోట్ల పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న పాఠ్య పుస్తకాలు తక్షణమే అందజేయాలన్నారు. విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫారం అందించాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రామకృష్ణ, తరుణ్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

వెల్దండ : మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన ఎరుకలి నంద్యమ్మ మృతి చెందింది. నంద్యమ్మ కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు గున్నేళ శ్రీనివాస్ పరామర్శించి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్‌తో పాటు గ్రామస్తులు ఉన్నారు.

'అంగన్వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలి'



నవతెలంగాణ -బల్మూరు

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీపీ ఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశీయ నాయక్ అన్నారు. కార్యక్రమంలో బల్మూరు, లింగాల, ఉప్పునుంతల ప్రాజెక్టు అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూని యన్ నాయకులు, జిల్లా, మండల నాయకులు శ్రీనివాసులు, శంకర్‌నాయక్ ఉన్నారు.

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, అంగన్వాడి ఉద్యోగుల నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ, అక్బర్, జహీరా బేగం, సుకన్య, శ్రీలత, మైమునా, అభిబా పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలు వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10లక్షలు, ఆయాలకు 5లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీలు వంటా-వార్పు చేసి నిరసన తెలిపారు. అంగన్వాడీల సమ్మె గురువారంతో 19వ రోజుకు చేరింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు డీ.ఈశ్వర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు కే.నీరజ, లక్ష్మి, చెన్నమ్మ, హుస్సేనమ్మ, శోభ, శ్యామల, నిర్మల, వసంత, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర అంగన్వాడీలు వంటా-వార్పు చేసి నిరసన తెలిపారు. అంగన్వాడీల సమ్మె గురువారంతో 18వ రోజుకు చేరింది. కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ కార్యదర్శి రమాదేవి, గోవిందమ్మ, పద్మ, వెంకటమ్మ, నాగలక్ష్మి, కృష్ణవేణి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని బస్ షెల్టర్ ముందు అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడి ఉద్యోగులు సమ్మె శిబిరం వద్ద వంటా-వార్పు చేశారు. అనంతరం అంగన్వాడి ఉద్యోగులు సమ్మె శిబిరం దగ్గర ఉన్న వారందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల, ప్రధాన కార్యదర్శి నిర్మల, జ్యోతి, సులోచన, కృష్ణవేణి, మాధవి, భారతి, అంజనమ్మ, విద్యావతి, చెన్నమ్మ, శివలీల పాల్గొన్నారు.

60 ఏళ్లుగా ఓటు వేసినం సమైక్య పాలనలో తండాలలో కరెంట్ ఇవ్వని పరిస్థితి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిమ్మాజిపేట

60 ఏళ్లుగా ఓటు వేసినం సమైక్య పాలనలో మన తండాలలో కనీసం కరెంట్ కూడా ఇవ్వని పరిస్థితి వుండే... మన తండాలలు చిమ్మ చీకట్లో వుండేవి తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ తండాల్లో కరెంట్ వెలుగులు విరజిమ్మే పరిస్థితి తెచ్చినం గతంలో తండాల్లో కరెంట్ వుంటే వింత, ఈరోజుల్లో కరెంట్ లేకుంటే వింత అని అన్నారు. పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పుల్లగిరి, చంద్రయాన్ పల్లి తండా, తుమ్మలకుంట తండా, ముడవత్ తండా, కొడవత్ తండా, మసీదు కుంట తండా, బోరుగడ్డ తండా, బండమిది తండా, గుంత తండా, మన్రు నాయక్ తండా, చింత గట్టు తండాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా తండాల్లో కొత్తగా గ్రామ పంచాయితీ భవనాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెంట డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పిటిసి దయాకర్ రెడ్డి, బిఆర్ఎస్



మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, గొర్ల వెంకటస్వామి, జిల్లా మార్కెట్ డైరెక్టర్ ఉసేని, కొత్త వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రైతు అల్లోజిది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికి ప్రభుత్వం హత్యనే

- రైతు కుటుంబానికి ప్రభుత్వం 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అల్లోజిది ముమ్మాటికి మహత్మ కాదని ప్రభుత్వ హత్య అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధి బృందం నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద భూమి కోల్పోయి నష్టపరిహారం రాక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న అల్లోజి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని కేసీఆర్ చెపుతూనే ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా పంట చేనుతో సైతం రైతుల దగ్గర భూమిని గుంజుకొని రైతుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 8 సంవత్సరాల క్రితం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కింద నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన రైతు అనంత అల్లాజీతో పాటు 9మంది రైతుల ఇరవై ఎకరాల 30 గుంటలు భూమిని ప్రాజెక్టు కింద



తీసుకొని ఇప్పటివరకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను కోర్టు చుట్టూ తిప్పుతుందన్నారు. భూమిపై మాకు హక్కు ఉందని దీనితోటే జీవనం కొనసాగిస్తున్నామని ఈ భూమిని వదులుకొని ప్రసక్తి లేదని పత్తి చేను వేసుకుంటే ఆ పత్తి చేనులో మెగా కంపెనీ మేనేజర్ ప్రేమ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ దామోదర్ రెడ్డి, రైతు అల్లోజిని తన పొలంలోకి వెళితే అక్కడే ఉన్న ప్రేమ్ కుమార్, దామోదర్ రెడ్డి ఈనెల 2న తన పొలంలో ఉన్న రైతు అల్లోజీ బూతు మాటలు తిడుతూ అవహేళన చేస్తూ నీ దిక్కున చోట చెప్పుకోరా అని ఈ భూమి మాదిరా అని అవమానపరచాని కుటుంబ సభ్యులు తెలిపారు. కోర్టు వెళితే ఎకరాకు 2లక్షల 4వేల రూపాయలు అవార్డు వచ్చింది. కంపెనీ యజమానులు భూమి మీదికి రానివ్వట్లేదు, అని అదే రోజు మనస్థాపానికి గురి అయిన రైతు అనంత అల్లోజీనీ ఇరిగేషన్ ఏఈ, డిఈ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అల్లోజితో పాటు వారి కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్కు పిలిపించి నీ మీద ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారని, అందుకని నీవు భూమిలోకి వెళ్తే నీ మీద కేసు అయితదని పోలీసులు వార్నింగు ఇచ్చారు. దీనితో అల్లాజీ ఎక్కడ పోయిన న్యాయం జరగట్లేదని ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లాజీ కుటుంబాన్ని కనీసం స్థానిక ఎమ్మెల్యే గానీ, కలెక్టర్ గాని ఇంతవరకు వచ్చి పరమాశించకపోవడం చాలా దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల చెందిన పేద రైతు ఆత్మహత్య చేసుకుంటే అధికారులు ఎవరూ వచ్చి కనీసం పలకరించకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ప్రత్యక్ష కార్యాచ రణ పూనుకొని ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ జి, రైతు సంఘం నాయకులు బి.బాలయ్య, ఎండి.ఖాజా, చెన్నయ్య, గౌరమ్మ, అల్లోజి కుటుంబ సభ్యులు లక్ష్మీ దేవమ్మ , మైబూసు, అంజనమ్మ పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న జడ్జీలు

అలంపూరు : జోగులాంబ గద్వాలలోని బాల బ్రహ్మేశ్వర ఆలయాలను గురువారం మహబూబ్ నగర్ ప్రిన్సిపల్ , జిల్లా జడ్జీ పాపిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసాచారి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంబడి అలంపూర్ కోర్టు జూనియర్ అసిస్టెంట్ చిన్నరాజు ఉన్నారు.



కార్మికులను పర్మినెంట్ చేయాలి

- అక్టోబర్ 3న చలో హైదరాబాద్
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మునిసిపాలిటీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంటాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో అక్టోబర్ 3న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం స్థానిక లింగం బావి దగ్గర జరిగిన మున్సిపల్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని సఫాయి అన్నకు సలాం అంటూ పొగడ్తలతో ముంచెత్తడం కాకుండా వారి బతుకుల్లో వెలుగులు నింపాలని అందుకు మున్సిపల్ కాంటాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 3న పర్మినెంట్ చేయాలని కోరుతూ నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు ఉప్పేరు నరసింహ , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీ. గట్టన్న, గద్వాల పట్టణ అధ్యక్షులు ఎం. రాజేష్, ప్రధాన కార్యదర్శి ఆటో నరసింహ, నాయకులు మౌలాలీ, శ్రీనివాసులు, సుధాకర్, పరమేష్, మౌలాలీ, రూతమ్మ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అయిజను రెవెన్యూ డివిజన్‌గా.. ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



అయిజ : అయిజను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు ప్రజాప్రతినిధులు అయిజ పట్టణానికి విచ్చేసిన అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పం చులు ఎంపీటీసీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అయిజ పట్టణం విద్య , వైద్య ం, ఉపాధి , వాణిజ్య రంగాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అభివృద్ధి చెందిన మండ లం అయిజ. జనాభాపరంగా అయిజ పట్టణం చుట్టూ అతి సమీపంలో 80 గ్రామల ప్రజలు రోజు ఐజ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వస్తుం టారని పేర్కొన్నారు. అంతేకాకుండా అయిజ మండల కేంద్రానికి అతి చేరువలో గట్టు, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి మండలాలు ఉండడంతో అన్నీ విధాలుగా అనుకూలంగా ఉండటం చేత అయిజను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం వల్ల పరిపాలనపరంగా ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొ న్నారు. ప్రస్తుతం అల్లంపూర్ అయిజ వివిధ గ్రామాల నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నదని, గద్వాల కు వెళ్లాలంటే వైజాగ్ పట్టణం ,వివిధ గ్రామాల నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉంది కావున అన్ని అర్హతలు సౌకర్యాలు కలిగిన అయిజ పట్టణంను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్‌లోనే వసతిగృహాల కొనసాగింపు

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలను తదితర ప్రాంతాలకు తరలించకుండా అలంపూర్‌లోనే కొనసాగించే విధంగా మున్సిపాలిటీలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన తీర్మానంను ఎమ్మెల్యే అబ్రహంకు అందజేసినట్లు తెలిపారు. వసతీ గృహాలను అలంపూర్ పట్టణంలోనే కొనసాగిస్తామని ఎమ్మెల్యే అబ్రహం హామీ ఇచ్చారని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి



అలంపూర్ : సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా 128వ జయంతిని సమసమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినుకొండలో గుర్రం జాషువా జన్మించారని, ఆయన పుట్టినప్పటి నుంచి చనిపోయేంతవరకు సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన 1971 జులై 24న మరణించారని అన్నారు. జాషువా చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ సేవా ట్రస్టు సభ్యులు ఆశన్న, వెంకటస్వామి, రాజు, బాబు, బలగం నాగరాజు, మద్దిలేటి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన మంత్రి

వనపర్తి : వనపర్తి పట్టణంలోని 23 వ వార్డుకు చెందిన వడ్డే వెంకటస్వామి కుమారుడు వంశీ ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వంశీని శాలువాతో తన నివాసంలో గురువారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల శ్యాం కుమార్, వెంకట గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తాగు,సాగునీటికి శాశ్విత పరిష్కారం

- రాష్ట్ర వ్యవసాయ శామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనపై ప్రెస్ మీట్

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో తాగు సాగునీటికి శాశ్విత పరిష్కారం లభించనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వనపర్తి జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో మంత్రి తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు చేరుకొని రూ. 669.67 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారం భోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారన్నారు. బుగ్గపల్లి తండా పెద్దమందడి వద్ద 425.00 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ 75 యం.ఎల్.డి సామర్థ్యం కలిగిన డబ్ల్యూటీపి ప్రారంభోత్సవం చేస్తారన్నారు. రాజపేట వద్ద రూ. 5.08 కోట్లతో 4 బ్లాకుల్లో నిర్మించిన 96 రెండు పడక గదుల ఇళ్ల ప్రారంభోత్సవం జరిపి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం జరుగుతుంది. అనంతరం 0.75 కోట్లతో నిర్మించిన టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పక్కన నాగవరం శివారులో ప్రొఫెసర్ జయశంకర్ రాక్ గార్డెన్ ను ప్రారంభోత్సవం చేస్తారు. 2.80 కోట్లతో నిర్మించిన ఉర్దూ ఘర్, శాదిఖాన భవనాన్ని, 1.25 కోట్ల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్ మరియు అనుబంధ భవనం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. రూ.1.02 కోట్లతో నిర్మించిన భూసార పరీక్షల ప్రయోగా శాల, రూ. 2.75 కోట్లతో నిర్మించబడే బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఐ.టీ హబ్ కు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. రూ.0.50 కోట్లతో నిర్మించబడిన జంతు సంరక్షణ యూనిట్ ను ప్రారంభిస్తారన్నారు. కృష్ణ దేవరాయ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణానికి రు. 22 కోట్లు శంఖుస్థాపన చేస్తార న్నార. పాలిటె క్నిక్ కళాశాల పునర్నిర్మాణం పనులకు, పాలిటెక్నిక్ బాలుర, బాలికల వసతి గృహాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. కోటి రూపాయలతో నిర్మింపబడిన సురవరం ప్రతాపరెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని ప్రారం భోత్సవం చేయనున్నారని తెలిపారు. 2 కోట్ల రూపాయలతో నిర్మింపబడే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనమునకు శంకుస్థాపన చేయనున్నారు. 15.50 కోట్ల రూపాయలతో నిర్మించబడిన పీర్ల గుట్ట దగ్గర రెండు పడక గదుల 296 ఇండ్లు ప్రారంభిస్తారని తెలిపారు. 5.75 కోట్లతో నూతనంగా నిర్మించబడిన సురవరం సాహితీ కళాభవనం, రూ. 20 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. రూ.48.50 కోట్లతో వనపర్తి నుండి పెబ్బేరు కు పోయే బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేయనున్నారని మంత్రి తెలిపారు. రూ.73 కోట్ల అంచనా వ్యయంతో బైపాస్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైన్స్ కు రూ.15 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయనున్నారన్నారు. కోటి రూపాయలతో నిర్మించబడిన సెగ్రికేషన్ షెడ్, రూ. 25.52 కోట్ల వ్యయంతో బాలుర, బాలికల కోసం జేఎన్టీయూ హాస్టల్ కు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం 4.00 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు జిల్లాలోని ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వనపర్తి ప్రగతి ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గురువారం గద్వాల నియోజకవర్గం లోని మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మత పెద్దలు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ముస్లింలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని, సీఎం కేసీఆర్ ముస్లింల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని , కొన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను కూడా వెంటనే పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ముస్లింలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయో గించు కున్నారని, వారికి ఎలాంటి అభివృద్ధి చేయలే దని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీ ఆర్ నేతృత్వంలో ముస్లింల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగిందన్నారు. తెలం గాణ రాష్ట్రంలో అమల వుతున్న అనేక సంక్షేమ పథకా లలో ముస్లింలకు ప్రత్యేకంగా షాదీ ముబారక్, మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు.మైనార్టీ గురుకుల పాఠశాలలు, మైనార్టీ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా విదేశాలలో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలకు స్వేచ్ఛ, ప్రశాంతత, గౌరవం ఉన్నదన్న విషయాన్ని గుర్తు చేశారు. మైనార్టీలు సీఎం కేసీఆర్‌ని , తనను మరొక్కసారి ఆశీర్వ దించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గద్వాల నియోజ కవర్గంలో ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు ప్రాధా న్యత కల్పి స్తూ అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అనేకమైన సంక్షేమ పథకాలలో వారికి ప్రాధాన్యత కల్పిస్తూ గద్వాల లోని షాదీ ఖానా భవనం నిర్మాణం నిధులు కేటాయించి పనులు కొనసాగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈద్గా నిర్మాణం పనులతో పాటు ఈద్గా వెళ్లడానికి ప్రత్యేకంగా రోడ్డు వేయించడం జరిగిందని పేర్కొ న్నారు. సీఎం కేసీఆర్‌ని గద్వాల ఎమ్మెల్యేని మరో మారు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్, మల్దకల్ మండల కో ఆప్షన్ నెంబర్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కోడిగుడ్ల సలాం, ఖలీల్ , సీసాల పాషా, మోబిన్, రిజ్వాన్, మాము జాన్, రెహమాన్, ఫయాజ్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

జోగులాంబ గద్వాల : భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ (98) మృతికి సీపీఐ(ఎం) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది.1965 నుంచి 1985వరకు భారత దేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్ పేరొందారని పేర్కొన్నారు. 1965 లో స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించి, వరి, గోధుమల అధికోత్పత్తి వంగడాల వినియోగం ద్వారా విత్తనరంగంలో పెనుమార్పులు తెచ్చారన్నారు. భూసంస్కరణల అమలుకు కృషి చేశారని, ఆహారధాన్యాల లోటుతో ఉన్న దేశం 1985 నాటికి ఎగుమతుల దేశంగా మారింది. ఆహార ధాన్యాలు ఎగుమతులు చేసే స్థితికి చేరామని, హార్టికల్చర్ ఉత్పత్తులు కూడా ఎగుమతులు చేయగల్గామని తెలిపారు. 1988లో ఎంఎస్ స్వామినాథన్ పరిశోధనా సంస్థ ప్రారంభించి స్వామినాథన్ చైర్మన్‌గా భారత ప్రభుత్వం 2004లో జాతీయ రైతుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కమిషన్ 2006లో నివేదిక సమర్పించిందని ఆ నివేదిక ప్రకారం రైతుల పంటలకు ఉత్పత్తి వ్యయంపై 50శాతం ధర నిర్ణయించాలని, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని సూచించారు. కార్పొరేట్‌ల లాభాల కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఆ నివేదికను తొక్కిపెట్టింది. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అహర్నిశలూ కృషి చేసిన శాస్త్రవేత్త స్వామినాథన్‌కు నివాళులర్పించారు.

తిరుగబడుదాం.. తరిమికొడదాం



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ అధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మండ లంలోని తప్పెట్లమోర్స్ గ్రామంలో తిరగబడదాం-తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పురవీధులలో ఊరేగించి ఘన స్వాగతం పలికారు.. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్, బీజేపీల అక్రమాలను ప్రజలకు వివరి ంచారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛను, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు అంది ంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గృహా లక్ష్మి పథకం క్రింద ప్రతి కుటుం బానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ముక్కెరన్న, దేవన్న,పెద్ద నర్సన్న 200 మంది సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో 200 మంది చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గట్టు గౌస్, భాషా, అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తాటి కుంట సర్పంచ్ ఆంజనేయులు, బజారన్న, వీరన్న, రాజు,దవీద్,మత్తయ్య,లుకాన్న,భీసన్న గౌడ్, వీరన్న గౌడ్,నరసింహ రెడ్డి, యువరాజు, దాబా వీరన్న,వీరేష్,ఇషాక్,ప్రదీప్, కర్రెప్ప, ఆనంద్ గౌడ్,గురుపద నాయుడు, రమేష్, వసంత్, తిరుమల గౌడ్, సుంకన్న, గోపాల్, భీమన్న, మౌలాలీ, విజయ్,గుండన్న, చిన్న తిమ్మప్ప ,ఎలిస్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,గట్టు గౌస్,రంగనాథ్, అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఆనంద్ గౌడ్, వివిధ పెద్ద ఎత్తున, గ్రామాల నాయకులు, యువత , తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ




ఉండవల్లి : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరి ంచాలని సీఐటీయూ జిల్లా నాయకులు నరసింహ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆయన పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లా డుతూ. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 000లు అమలు చేయాలని, పీఎఫ్ , ఐ ఎస్ఐ, ఉద్యోగ భద్రత , హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లను వెంటనే పరిష్క రించాలని కోరారు. సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28,000 మంది హెల్త్ డిపార్ట్మెంట్లో పని చేస్తు న్నారని, బలహీన వర్గాల ప్రజలకు సేవలందిస్తున్న వారిని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫల మయ్యా యని విమర్శించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ సెంట్రింగ్ యూని యన్ ఉండవల్లి బీ. కృష్ణ, సైదు బాషా , మధు , నాగరాజు , వర్కర్లు అమ్ము లమ్మ , పుష్పావతి , వెంకటేశ్వరమ్మ , మదనమ్మ ,రాజమ్మ , పద్మావతి , వరలక్ష్మి , భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పని భారం తగ్గించాలి..

అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె 4 వ రోజు అలంపూర్ మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల మండల కార్యదర్శి నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల వేతనం గోరంత పని కొండంత ఉంటుందని, పని భారం తగ్గించాలని, ఆశా వర్కర్లకు వేతనంతో సంబ ంధం లేని పనులు ఉండకూడదని, ఫిక్స్ వేతనం ఇవ్వాలని, గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని, రాబోయే కాలంలో సమ్మె ఉధృతం చేస్తామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని, తక్షిణ తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగమ్మ, చంద్రకళ, మమత, శ్రీదేవి, శ్యామల, రమణమ్మ, తులిషమ్మ, మంజుల, లక్ష్మీదేవి, ఇమామ్ బీ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక..



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 70 మంది కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు... ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామానికి చెందిన వారు మాట్లాడుతూ రెండుపర్యాలుగా అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెర వేర్చడానికి కృషి చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, తమ ప్రాంతానికి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మన్న, నల్లారెడ్డి, డాస్ తిమ్మప్ప ,పూజారి వెంకటేష్, పూ జారి తిరుమలేశు, మహాదేవుడు, రాముడు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి : మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మిద్దెనరసయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వీరిది బీద కుటుంబం కావడంతో ఇట్టి విషయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మిద్దె నరసయ్య దశ దినకర్మ కు రూ.10వేల రూపాయలు అందజేయవలసిందిగా గాదరి చంద్రశేఖర్ కు తెలపగా గురువారం గాదరి చంద్రశేఖర్ మృతుని కుటుంబానికి పదివేల రూపాయలను అందజేశారు. తమకు ఆర్థిక సహాయం చేసినందుకు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ యువసేనకార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 5
నారాయణపేట
శుక్రవారం 29 సెప్టెంబర్ 2023

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వెల్దండ : వెల్దండ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే నిధులు రూ. 5 లక్షలతో వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సాగరంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం



ఊట్కూర్ : భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిస్తామని జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నరసింహ అన్నారు. గురువారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయసులోనే ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన అసమాన దేశభక్తుడు, ప్రముతంతంతంతంతంతంతఖ స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ అని అభివర్ణించారు. యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు . .పార్టీలకతీతంగా అందరూ భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, తిరుపతి, హన్మంతు, రవి, పెద్ద బాలప్ప, రఘు, గుడిసె రాజు, మధుసూధన్ రెడ్డి, ఆంజనేయులు, బడేసాబ్, గుంతలి చిన్న నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

పేటలో భారీ బందోబస్తు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సెంటర్ చౌక్ లో విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 11 రోజులుగా పూజలు అందుకొని గణేష్‌లు నిమజ్జనానికి వెళుతున్నందున గణేష్ శోభాయాత్రకు తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబందులు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొండారెడ్డి పల్లి చెరువులో గణేష్ నిమజ్జ న సమయంలో యువకులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు. ఉత్సవ కమిటీలు పోలీసులకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగరావునామాజీ, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు బాలింగం, వీహెచ్పీ అధ్యక్షులు నరసింహులు, బీజేపీ నాయకులు సత్య యాదవ్, రఘువీర్ యాదవ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నిఘా..



ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. గణేష్ శోభాయాత్ర సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరాల ద్వారా వినాయక నిమజ్జన శోభాయాత్రను పోలీసులు పరిశీలించారు. గణేష్ మార్గ్‌లో ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిన, పోలీస్ బందోబస్తు అవసరం ఉన్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు 8712670399కి లేదా డయల్100 కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

బందోబస్తును పరిశీలించిన ఎస్పీ ..



జిల్లా కేంద్రంలోగణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్ నుంచి సరఫ్ బజార్, శివాజీ నగర్ మోచివాడ, బహార్ పేట్, పల్లా హనుమాన్ దేవాలయం వరకు పెట్రోలింగ్ చేస్తూ భద్రత ఏర్పాట్లను ఏర్పాట్లను పరిశీలించి, బందోస్తు సంబంధించి పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది సంయమానం పాటించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేటట్లు చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీతో పాటు డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై లు విజయ్ కుమార్, జయ ప్రసాద్, హరిప్రసాద్ రెడ్డి, రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు





నారాయణపేటటౌన్ : ఈ నెల 18న జిల్లా కేంద్రంలో కొలువుదీరిన గణనాథులను గురువారం రాత్రి నిమజ్జనానికి తరలించేందుకు మండపాల నిర్వాహకులు ఏర్పాట్లను చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు పురాణ గాథల చిత్రాలతో అలంకరించి గణనాథులను నిమజ్జనానికి తరలించారు. మండపాల నిర్వాహకులు పోటాపోటీగా అలంకరణలు చేసి గణేష్‌లను నిమజ్జనానికి తరలించారు. జై జై గణేశా బై బై గణేష్ అంటూ ప్రజలు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ నిమజ్జనానికి స్థానిక ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సీసీ కెమెరాల ద్వారా నిఘా నీడలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

సర్పంచ్‌కు నివాళి



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామ సర్పంచ్ కే.శే. శ్రీనివాసులు దశదినకర్మలో అచ్చంపేట బీఎస్పీ ఇన్చార్జి మోతుకూరి నాగార్జున్ గురువారంపాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల అధ్యక్షుడు ఉల్పారా రామ్ పటేల్, అసెంబ్లీ కార్యదర్శి ఉల్పారా రమేష్,మండల ప్రధాన కార్యదర్శి ఉల్పారా కృపానందం,శ్రీకాంత్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి గోవింద్ రాజ్



ఊట్కూర్ : అంగన్వాడీలకు గ్రాట్యువిటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అమలు చేయక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి గోవింద్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మక్తల్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 18వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణనే ముందుంది అని చెప్పుకునే మన మంత్రులు.. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అంగన్వాడీలకు గ్రాట్యువిటీని ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు . 45వ లేబర్ కాన్ఫరెన్స్ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఫారసులు చేసిన పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు 57 సంవత్సరాలకే పింఛన్ అందిస్తూ అంగన్‌వాడీ ఉద్యో గాల పరిమితి 65 సంవత్సరాలకు పెంచడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వీవోఏ నాయకులు రామ్ రెడ్డి, రమేష్‌లు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగ న్వాడీ యూనియన్ ఎస్ మంజుల, డీ విజయలక్ష్మి, శ్రీలత, రాధిక, సునీత, గిరిజ, మల్లమ్మ సుకన్య, వనజ, ఎన్. భాగ్య లక్ష్మి, వెంకటమ్మ నరసింగమ్మ, వాయిదా బేగం,వెంకటమ్మ, కవిత, లక్ష్మి , నాయకులు పద్మ , సువర్ణ , అనితలతో పాటు రెండు వందల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- మండల అధ్యక్షురాలు ప్రభావతి
- చెవిలో పువ్వులతో వినూత్నరీతిలో నిరసన



ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరీ చేస్తున్న ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద ల్లు డిమాండ్ చేశారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగవ రోజు సమ్మెలో ఆశా కార్యకర్తలు చెవిలో పువ్వులతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మదలు మాట్లాడుతూ.. ప్రధానంగా ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18వేలు నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఆశా వర్కర్స్ రాష్ట్రంలో 28,000 మంది ఉన్నారని , వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని అన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రెనింగ్ లు పొందారని, రిజిస్టర్స్ రాయడం, సర్వే చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని, ఎప్పటికప్పుడు ప్రజలకు ముందస్తుగా సీజనల్ వ్యాధులపై తగిన జాగ్రత్తలు వివరిస్తున్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని, డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అనే ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించారని, అనేక సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని పెరిగిన ధరలకు అను కూలంగా వేతనాలు చెల్లించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఫిక్స్ వేతనం 18వేలు ఇస్తూ పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి నర్మద, భాగ్య, అమృత, కొమ్ము రాధ, వెంకటమ్మ, పుష్ప, బాలమని, చంద్రకళ, చెన్నమ్మ అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వినూత్న రీతిలో నిరసన ..

ఊట్కూర్ : మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ఆశావర్కర్ల నిరవధిక సమ్మె గురువారం 4వరోజు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 వేల మంది ఆశావర్కర్లు పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఫిక్స్ వేతనం, రూ.18000లు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుప త్రులలో ఆశాలకు వెయిటింగ్ గదులు కేటాయించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలన్నారు. పారితోషకం లేని పనులను ఆశా వర్కర్లతో చేయించ రాదన్నారు. ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చించి ఆశావర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ నాయకురాలు స్వప్న, అమీనా బేగం ఇందిరా, యశోద, గోవిందమ్మ, సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ, జ్యోతి, కే సుజాత,ఆశాబీ, పద్మ, రాధిక, ఆశమ్మ, రసీదా బేగం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీష్ రావు అధ్వర్యంలో అక్టోబర్ 4న ఇండ్లు ప్రారంభం

- ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావ్ చేతుల మీదుగా అక్టోబర్ 4న మదనాపురంలోని 136 డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం కానున్నాయని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఇండ్లను సందర్శించి అక్కడి వసతుల సౌకర్యాలను పరిశీలించారు.లబ్దిదారులందరూ ఆరోజు అంగరంగ వైభవంగా తమ ఇండ్లను అలంకరించుకోవాలని సూచించారు.ఇండ్లకు కావాల్సిన సౌకర్యాలను పరిశీలించాలని నాయకులకు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశాల్లో జర్నలిస్టులకు స్థానం కల్పించండి

- నాయకులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే ఆల



మదనాపురం : ఏర్పాటు చేసే ప్రతి సమావేశాల్లో జర్నలిస్టులకు మంచి స్థానాన్ని కల్పించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులకు సూచించారు.గురువారం మదనాపురం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ల ఇండ్లను లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్టులకు సమావేశాలలో ఒక వేదికను ఏర్పాటు చేయాలని వెల్లడించారు.ఎంఎల్ఏ ఆల కురిపించిన ఆప్యాయతపై మండలంలోని జర్నలిస్టులు అభినందనలు తెలియజేస్తూ కొనియాడారు.

'సత్యశోధక్ 'స్ఫూర్తితో పోరాడుదాం

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఉడ్మల్ గిద్ద గ్రామంలో కుల,మత విద్వేషాలను నిరసిస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాపంథా నాయకులు తాయప్ప అధ్యక్షత వహించగా ప్రజాపంథా గ్రామ కార్యదర్శి ఉదయ్ హాజరై మాట్లాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ అవమానాలతో కొందరిని శ్రమజీవులను చేసే విధానానికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను స్థాపించారన్నారు. 1848లోనే జనవరి 1వ తేదీన ఎంతో వివేచనతో బాలికా పాఠశాలను స్థాపించాడని, అందులో చదువు చెప్పడానికి, తన జీవిత సహచరియైన సావిత్రీబాయిని ప్రోత్సహించి, సావిత్రీబాయికి చదువు నేర్పించి, ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. జ్యోతిభాపూలే, సావిత్రీబాయి పూలేల ఈ కృషికి ఛాంధసవాదులు అడ్డు తగిలారన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థకు, అంటరానితనానికి వ్యతిరేకంగా 150 ఏండ్ల క్రితమే పోరాడిన జ్యాతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు దేశంలో గొప్ప సంఘ సంస్కర్తలని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, సాంఘిక వివక్ష, దురాచారాలను వ్యతిరేకించడం సామాజిక పరిణామం. దాని కోసం సత్యశోధక్‌ను స్థాపించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కోశాధికారి మధు, నర్సప్ప, రాములు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 9న చలో హైదరాబాద్ : ఎన్పీఆర్డీ



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం.. దాదాపు 43.4 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, వీరిలో 5.16లక్షల మందికే పింఛన్లు అందుతున్నాయని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు కాశప్ప అన్నారు. గురువారం నారాయణపట మండలంలోని కోటకొండ గ్రామంలో అక్టోబర్ 9వ తేదీన చలో హైదరాబాద్ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కాశప్ప, మండల నాయకులు ఉట్కూరు వెంకటయ్య మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వికలాంగులకు పదివేల పింఛన్, వికలాంగ బంధు, వికలాంగుల కళ్యాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలని, గృహ లక్ష్మీ పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం వికలాంగుల కోసం ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని, 2016 ఆర్ పీడీ చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, చైర్మన్, సభ్యులను నియమించాలన్నారు. ఆదాయ పరిమితి జీవో నంబర్ 17 రద్దు చేయాలని కోరారు. వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలని, ప్రతి వికలాంగుల కుటుంబనికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, వైకల్య ధ్రువీకరణ పత్రం కలిగిన వికలాంగులకు ఆర్టీసీ , రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. 40 శాతం వైకల్యం కలిగిన వారందరికీ బస్పాసులు ఇవ్వాలని, ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని, దళిత బంధు పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎం. బాబు, శ్రీధర్, జీ.వెంకటేష్, సోమయ్య, ఏర్పుల బాలప్ప చెన్నప్ప, సీ. నరేష్, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ - ఉన్ -నబీ వేడుకలు



తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ఖురాన్ పఠనం చేపట్టి మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి మండల పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి దర్గాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిర్వాహకులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం బంధుమిత్రులకు విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

ఆర్థికసాయం ..

నర్వ : మండలంలోని లంకాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన అవుసలి శ్రీనివాస్ కుటుంబానికి నర్వ పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీ కాంత్ రెడ్డి రూ.5 వేల తక్షణ సహాయాన్ని అందజేశారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం నర్వ గ్రామానికి చెందిన వాల్మీకి గంగులు రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలో వైద్యం తీసుకున్నారు. అనంతరం ఇంటి దగ్గర ఉన్న గంగులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. లంకాల గ్రామానికి చెందిన రైతులు పొలాలకి వెళ్లేందుకు దారి ఇబ్బందిగా ఉన్నదని లక్ష్మీకాంత్ రెడ్డి నీ కోరగా రోడ్డు కోసమని రూ.17వేల ఐదు వందలను అందజేశారు. అడిగిన తక్షణమే రోడ్డు ఏర్పాటుకు సహకరించి సహాయాన్ని అందించిన లక్ష్మం కాంత్ రెడ్డికి లంకల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. లంకాల విజయకుమార్, రాము, రాజు, నర్వ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాములు, మాజీ వార్డు సభ్యులు నర్సింహ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

